teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 114 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 19 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు

### వెల్లడి చేసిన వాతావరణ శాఖ



హైదరాబాద్, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో మూడు రోజు వర్షాలు కురవ-నున్నాయి. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఆవర్థనం, ద్రోని కొనసాగుతోంది. ఆవర్థనం, ద్రోని కారణంగా రాష్టానికి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. మరో ముడు రోజులు రాష్టానికి వర్ష సూచన ఉంది. ఈరోజు, రేపు, ఎల్లుండి

మిగతా 2 లో

# రంగంలోకి సుప్రీం





## సుమోటోగా "సుప్రీం కోర్ట్" కోల్‌కతా డాక్టర్ కేసు

వెలువెత్తుతున్న అనుమానాలేన్నో..?

రాష్ట్ర ప్రభుత్వం.. స్పందన..?

ఈ నెల 20న విచారించనున్న ధర్మాసనం

వెలువడనున్న ఆదేశాలపై నెలకొన్న ఉత్కంఠ

తీన్మార్ న్యూస్ డెస్క్, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): కోల్‌కతా డాక్టర్ రేప్-మర్డర్ కేసులో సుప్రీం కోర్టు రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ఘటనను సుమోటోగా తీసుకుని విచారణ చేపట్టనున్నట్టు సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగస్టు 20న ఈ కేసుపై విచారణ చేపట్టనుంది. ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్జీ కర్ హాస్పిటల్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన పశ్చిమ బెంగాల్

మిగతా 2 లో



## కరోనా తర్వాత "దేశాల్ని" కలవర పెడుతున్న మంకీపాక్స్

ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష

మంకీపాక్స్ పై సంస్థ డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికలు జారీ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): కరోనా తర్వాత ఇప్పుడు ప్రపంచ దేశాల్ని కలవర పెడుతున్న మంకీపాక్స్‌పై కేంద్రం అప్రమత్తమైంది. ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆఫ్రికా కేంద్రంగా వ్యాపించిన మంకీపాక్స్ (ఎంపాక్స్) పై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) హెచ్చరికలు జారీ చేసింది. దీంతో మంకీ పాక్స్ ఆఫ్రికా నుంచి పొరుగుదేశమైన పాకిస్థాన్‌కు చేరడంతో మోదీ తక్షణ చర్యలకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా

మిగతా 2 లో



### రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై

## కేటీఆర్ ఫైర్

మేం అధికారంలోకి రాగానే విగ్రహం తీసేస్తాం

రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టు పేరు మార్చేస్తాం

హైదరాబాద్, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని భారీ బడ్జెట్ తో రాష్ట్ర సచివాలయాన్ని నిర్మించిన విషయం తెలిసిందే. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ డా. బీఆర్ అంబేద్కర్

మిగతా 2 లో

### యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీ

## ఏర్పాటుకు నిర్ణయం

ఒలింపిక్స్ స్థాయి ప్రమాణాలతో స్పోర్ట్ అకాడమీలు

అథ్లెట్లకు శిక్షణలో కొరియన్ స్పోర్ట్ యూనివర్సిటీ సహకారం

సీఎం రేవంత్‌రెడ్డి సమాలోచనలు



యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ(ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్ హబ్‌లో దీనిని ఏర్పాటు చేస్తారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇందులో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయి.

హైదరాబాద్, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): ఈ స్పోర్ట్ హబ్‌లో స్పోర్ట్ సైన్స్ సెంటర్, స్పోర్ట్ మెడిసిన్ సెంటర్ కూడా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తారు. కొత్తగా స్థాపించిన స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే

మిగతా 2 లో

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

స్థల, భవన నిర్మాణ దాతలకు ప్రత్యేక అభినందనలు

గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ఆదివారం వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామపంచాయితీ భవనంను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి ప్రారంభించారు.



ములుగు జిల్లా, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): గ్రంథాలయం ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం పెండింగ్లో ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, రెండు కోట్ల 15 లక్షల రూపాయల నిధులతో పాలంపేట రోడ్డు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని, స్మశాన

మిగతా 2 లో



## రెవెన్యూ పెంచే ఐడియా ఇవ్వండి రూ.లక్ష గెలవండి

ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ స్మితా సబర్వాల్ ప్రకటన

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వానికి రెవెన్యూ పెంచే ఒక్క ఇన్నోవేషన్ ఐడియా ఇవ్వండి రూ.లక్ష వరకు గెలవండి అంటూ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ స్మితా సబర్వాల్ కీలక ప్రకటన చేశారు. దీని కోసం దరఖాస్తు చేయడానికి 2024 సెప్టెంబర్ 30

మిగతా 2 లో



## డీఎస్సీ ప్రశ్నపత్రాల్లో 18 తప్పులున్నట్టు ఆరోపణలు

ముక్కున వేలేసుకునేలా ప్రశ్నకు సమాధానాలు

అభ్యంతరాలు గుర్తిస్తే.. ఆన్‌లైన్‌లో ఫిర్యాదుకు అవకాశం

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ఇటీవల ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. జులై 18 నుంచి ఆగస్టు 5 తేదీ వరకు

మిగతా 2 లో

## రావిరాల నుంచి డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్

కింది రెండు వరుసల్లో రోడ్డు మార్గం

ఆపై భాగంలో మెట్రో రైలు పరుగులు

నాగ్‌పూర్ తరహాలో నిర్మాణానికి ప్రతిపాదన



.. వివరాలు 2లో



## ఇందిరమ్మ ఇళ్లు పథకంపై కీలక ప్రకటన

స్థలాలు ఉన్న పేదలకు మొదటి ప్రాధాన్యత

తర్వాత విడతలో ఇంటి స్థలం అందజేస్తామని వెల్లడి

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

.. వివరాలు 2లో

## రాష్ట్రంలో 20 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ క్యాంపస్ ల ఏర్పాటు

ఒకే చోట ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం

పైలెట్ ప్రాజెక్ట్ గా కొడంగల్, మధిర లు ఎంపిక



.. వివరాలు 2లో



## త్వరలో టిజిఆర్టీసీలోకి ఎలక్ట్రికల్ బస్సులు

తొలుత కరీంనగర్, హైదరాబాద్, నిజామాబాద్ లలో నడుపుటకు నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ త్వరలో ఎలక్ట్రికల్ బస్సులు ప్రవేశ పెట్టనుంది. తొలుత ఈ ఎలక్ట్రికల్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్-హైదరాబాద్,

మిగతా 2 లో

# రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై కేటీఆర్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

సచివాలయం ఉంది ఉన్న స్థలంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయంపై మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే సచివాలయం ముందు ప్రారంభించే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అలాగే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టు పేరు మార్చలేదని గుర్తు చేశారు. కానీ తర్వాత మేము అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ పేరు తీసేసి పీవీ నరసింహారావు లేదా ప్రొఫెసర్ జయశంకర్ అని పేరు మారుస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# డీఎస్సీ ప్రశ్నపత్రాల్లో 18 తప్పులున్నట్టు ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం 2,79,957 మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 2,45,263 మంది (87.61) పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ కీ కూడా ఇటీవల విడుదలైంది. అయితే ఆన్సర్ కీలో పలు ప్రశ్నలకు సమాధానలు తప్పుగా ఉన్నట్లు నిపుణులు గుర్తించారు. రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ కు సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా ఈ చట్టం ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యకు సంబంధించినది ఆన్సర్ కీలో సమాధానం వచ్చింది. ప్రతిష్ఠాత్మకమైన డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో ఈ ప్రశ్నకు ఇచ్చిన సమాధానం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. పైగా ఈ ప్రశ్నకు ఆప్షన్లుగా ఆర్టీఐ యాక్ట్, ఆర్సీఐ యాక్ట్, ఆర్టీఈ యాక్ట్, ఆర్‌పీడబ్ల్యూడీ యాక్ట్ అని ఇచ్చారు. వాస్తవానికి ఒక్క ఆర్టీఐ యాక్ట్ తప్ప మిగతా చట్టాలన్నింటిని ప్రత్యేకావసరాలు గల వారి కోసం రూపొందించారు. కానీ విద్యాశాఖ అధికారులు మాత్రం ఆర్‌పీడబ్ల్యూడీ యాక్ట్ ఈ ప్రశ్నకు సరైన సమాధానంగా ఇచ్చారు. ఇది తప్పు అని అభ్యర్థులతోపాటు నిపుణులు ఆరోపిస్తున్నారు. అలాగే ఏడీహెచ్డీ పూర్తి రూపం అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజాస్టర్ కాగా, బదులుగా మాస్టర్ 'కీ'లో మాత్రం ఆటో డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజాస్టర్ సరైన సమాధానంగా ప్రకటించారు. ఇలాగే డీఎస్సీ ప్రశ్నపత్రాల్లో ఒకే పేపర్‌లో ఏకంగా 18 వరకు తప్పులున్నట్టు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా స్పెషల్ ఎడ్యుకేషన్ (స్కూల్ అసిస్టెంట్) పరీక్ష మాస్టర్ 'కీ'లో 160 ప్రశ్నలకు ఇచ్చిన ప్రాథమిక కీలో అత్యధిక తప్పులున్నాయని అభ్యర్థులు చెబుతున్నారు. ప్రశ్నపత్రం రూపకల్పనపైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. జీవో-4 ప్రకారం ఒక్కో విభాగం నుంచి 20 ప్రశ్నలు మాత్రమే ఇవ్వాల్సి ఉండగా ఒక్క లర్నింగ్ డిసెబిలిటీలో 35 వరకు ప్రశ్నలిచ్చినట్లు చెబుతున్నారు. తెలుగు గ్రేడ్-1 పరీక్ష 'కీ' లోనూ 5 ప్రశ్నలకు సమాధానాలు తప్పుగా ఇచ్చినట్లు అభ్యర్థులు వాపోతున్నారు. కాగా డీఎస్సీ ప్రాథమిక ఆన్సర్ 'కీ'పై అభ్యంతరాలు గుర్తిస్తే.. వాటిని ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంది. అభ్యంతరాలు లేవనెత్తడం ద్వారా సరైన సమాధానాన్ని సూచించవచ్చు. ఇందుకు ఆగస్టు 20వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. అవసరమైతే మెయిల్ లేదా ఫోన్ చేయవచ్చునంటూ విద్యాశాఖ ఇప్పటికే మెయిల్ అడ్రస్‌లతో పాటు, ఫోన్ నంబర్లను ఇచ్చింది.

# రెవెన్యూ పెంచే ఐడియా ఇవ్వండి రూ.లక్ష గెలవండి

మొదటి పేజీ తరువాయి

చివరి తేదీ అని వివరించారు. పూర్తి వివరాల కోసం tgsfc2024@gmail.com ను సంప్రదించాలని ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ స్మితా సబర్వాల్ స్పష్టం చేశారు. కొత్త ఆర్థిక సంవత్సరం (2024-25)లో పన్నులు, ఇతర మార్గాల్లో ఆదాయం భారీగా పెంచాలని.. ప్రభుత్వం అన్ని శాఖలను ఆదేశించింది. వాహనాలు, మద్యం వినియోగం పెరిగినా ఇంధనం, మద్యం అమ్మకాలపై పన్నుల ఆదాయం ఆశించిన స్థాయిలో పెరగలేదు. జీఎస్టీ, రిజిస్ట్రేషన్లపై వచ్చే ఆదాయం స్వల్పంగా పెరిగినా బడ్జెట్ లక్ష్యాలు మాత్రం నెరవేరలేదు. దీంతో ప్రభుత్వం ఆదాయా మార్గాలను అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ చేసిన ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.

**రవాణా శాఖపైనే ఫోకస్**

మరోవైపు రవాణాశాఖ ద్వారా ఆదాయాన్ని భారీగా పెంచుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించిట్టు తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.8,478 కోట్ల భారీ రాబడి లక్ష్యాన్ని రవాణా శాఖకు నిర్దేశించింది. ఈ శాఖ రాబడిని ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ 4వ స్థానంలో ఉంది. ఈ క్రమంలో మిగతా రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఆదాయాన్ని పెంచడానికి ఉత్తమ విధానాలను అమలు చేయాలని రవాణా శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

# త్వరలో టిజిఆర్టీసీలోకి ఎలక్ట్రికల్ బస్సులు

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్-హైదరాబాద్ మార్గాలలో నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఈ-సూపర్ లగ్జరీ పేరుతో తీసుకు రానున్న ఈ బస్సులు ఇప్పటికే కరీంనగర్ డిపోకు 35, నిజామాబాద్ డిపోకు 13 చేరుకున్నాయి. ఈ బస్సులను ఆర్టీసీ ప్రైవేట్ సంస్థ నుండి అద్దెకు తీసుకుంది. అయితే ఇప్పటికే హైదరాబాద్ లో సిటీ బస్సులుగా, హైదరాబాద్-విజయవాడ మధ్య అంతరాష్ట్ర సర్వీసులుగా నడిపిస్తోంది. ఈయవన్నీ మెట్రో డీలక్స్ బస్సులు కాగా ప్రస్తుతం సూపర్ లగ్జరీ బస్సులను నడిపించనుంది. త్వరలోనే వీటిని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నారు. ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సులవి ఎక్కువగా ఉండటంతో వీటి నిర్వహణకే అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. అటు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొత్త బస్సులు కూడా కొనుగోలు చేయలేక పోతోంది. ఈ బస్సుల్లో డ్రైవర్లుగా బస్సు తయారీదారు సిబ్బందే ఉండగా, కండక్టర్లుగా మాత్రం ఆర్టీసీ సిబ్బంది ఉంటారు.

# రావిరాల నుంచి డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్

రంగారెడ్డి, ఆగష్టు 18 (తీన్మార్ న్యూస్): బేగరికంచెలో ప్రతిపాదించిన ఫ్యూచర్ సిటీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. భావితరాల అవసరాలకు అనుగుణంగా ఆ ప్రాంతాన్ని సకల సదుపాయాలతో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వస్తోంది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు నుంచి ముచ్చర్ల/బేగరికంచెకు మెట్రో రైలును పొడిగించాలని నిర్ణయించింది. అయితే ఈ రైలు మార్గాన్ని వినూత్నంగా డిజైన్ చేస్తోంది. ఇప్పటికే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో అందుబాటులో ఉన్న రోడ్డు, రైలు మార్గం తరహాలో ఇక్కడ నిర్మించే అంశాన్ని పరిశీలిస్తోంది.

**డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బేగరికంచె వరకు మెట్రో రైలును విస్తరించాలని భావిస్తున్న సర్కారు ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి రావిరాల జంక్షన్ మీదుగా ముచ్చర్ల/బేగరికంచె చేరుకునేలా ప్రతిపాదిస్తోంది. అయితే రావిరాల ఎగ్జిట్ వరకు సాధారణంగా ఎలివేటెడ్ కారిడార్‌లో వచ్చే రైలు ఇక్కడి నుంచి మాత్రం డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ మీదుగా ప్రయాణించనుంది. దీనికి అనుగుణంగా రావిరాల ఎగ్జిట్ నుంచి బేగరికంచె వరకు ఉన్న 200 ఫీట్ల ఎక్స్‌ప్రెస్‌వేను వినూత్నంగా డిజైన్ చేస్తోంది. డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మించడం. ఈ రెండు మార్గాలను రోడ్డు రవాణాకు వినియోగించడం ఆపై భాగంలో మెట్రో రైలు సాగేలా డిజైన్లను రూపొందిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే పలు సర్వేలు నిర్వహించిన యంత్రాంగం రావిరాల నుంచి 18 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ రహదారిని అభివృద్ధి పరచడం మంచిదనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మార్గం ఇరువైపులా ఆకాశహార్మ్యాలు (టవర్లు), రహదారితో పాటు మెట్రోకు అవసరమైన 400 ఎకరాలను ల్యాండ్‌పూలింగ్ ద్వారా సేకరించే అంశాన్ని పరిశీలిస్తోంది. ఇందుకు భూములు ఇచ్చే రైతులకు సంతృప్తికరమైన నష్టపరిహారాన్ని కూడా చెల్లించేలా ప్యాకేజీని తయారు చేస్తోంది.

**సిగ్నల్ ఫ్రీ జర్నీ**

200 ఎకరాలను రోడ్డు కోసం మిగతా 200 ఎకరాలను టవర్ల నిర్మాణం కోసం సమీకరించాలని యోచిస్తోంది. కింది మార్గంలో 10 లేన్లు, పై మార్గంలో 8 లేన్ల ఫ్లైఓవర్ రోడ్డును వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. కింది మార్గంలోని రోడ్డు వెంట హోటళ్లు, ఆస్పత్రులు, విద్యాసంస్థలు, ఇతర వాణిజ్య, వ్యాపార సముదాయాలు రానున్నాయి. రహదారికి ఇరువైపులా ఉన్న ప్రాంతాలను ఈ రోడ్డుతో అనుసంధానించనుంది. అదే పైమార్గంలో రావిరాల జంక్షన్ వద్ద ప్రయాణం మొదలైతే ముచ్చర్ల/బేగరికంచె వరకు సిగ్నల్‌ఫ్రీ జర్నీ చేసేలా రూపకల్పన చేస్తోంది. ఈ రోడ్డుతో పాటు రైలు మార్గాన్ని కొత్త డిజైన్ చేయడం ద్వారా నాలుగో నగరానికి వన్నెలు తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# రంగంలోకి సుప్రీం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాన్ని తీవ్ర అభాసుపాలు చేయడంతో పాటు ఘటన పట్ల అధికార పార్టీ వైఖరిపై అనేక ఆరోపణలకు కారణమైంది. ఇది కేవలం ఒక్కరు చేసిన నేరం కాదని గ్యాంగ్ రేప్ చేసి చంపేసినారు అన్న ఆరోపణలు గల ఈ ఘటనలో ఇద్దరు మంత్రుల పుత్రరత్నాల ప్రమేయం కూడా ఉంది అంటూ అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు విషయం బయటికి పొక్కితే ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ కారణంగానే రాష్ట్ర ప్రభుత్వం కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో వాస్తవాలు బయటికి రాకుండా జాగ్రత్తపడుతోంది అనేది అక్కడ ప్రధానంగా వినిపిస్తోన్న ఆరోపణ. ఈ ఘటనలో పోస్ట్ మార్టం రిపోర్ట్ సైతం అనేక అనుమానాలను రేకెత్తిస్తోంది. మహిళా డాక్టర్ ఒంటిపై ఉన్న గాయాలను చూస్తే అవి ఒక్కరు చేసిన గాయాలు కావని, అంతకంటే ఎక్కువ మంది దాడి చేసిన సందర్భాల్లోనే అలాంటి





గాయాలు అవుతాయని పోస్ట్ మార్టం నివేదికలో పేర్కొన్నట్టుగా అంశాల ద్వారా తెలుస్తున్న లోతైన సమాచారం. అంతేకాకుండా బాధితురాలి శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఆనవాళ్లు సైతం లభించాయని అది ఒక్కరి వల్ల సాధ్యం అయ్యే పని కాదు అనే ఆరోపణలు కూడా వినిపించినప్పటికీ అక్కడి పోలీసు కమినర్ వినీత్ గోయల్ మాత్రం ఆ ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపారేశారు. పోస్ట్ మార్టం నివేదికపై అవాస్తవాలు ప్రచారం చేయొద్దని పోలీసు కమిషనర్ వినీతో గోయల్ ఆందోళనకారులకు విజ్ఞప్తిచేశారు. ఇదిలావుంటే, బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా డాక్టర్లు, హెల్త్ కేర్ వర్కర్స్ తమ నిరసన వ్యక్తంచేస్తున్నారు. అంతేకాకుండా వైద్య సేవలు అందించి ప్రాణాలు పోసే తమపై జరుగుతున్న దాడులను అరికట్టేలా కఠినమైన చట్టాలు తీసుకురావాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగానే నిన్న ఆగస్టు 17న దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ సేవలు మినహాయించి మిగతా విభాగాల్లో వైద్య సేవలు నిలిపేసి తమ నిరసన వ్యక్తంచేశారు. ఈ క్రమంలోనే తాజాగా సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కరోనా తర్వాత "దేశాల్ని" కలవర పెడుతున్న మంకీపాక్స్

మొదటి పేజీ తరువాయి

ఆదివారం (ఆగస్ట్18) మంకీ పాక్స్‌పై ప్రధాని మోదీ అధ్యక్షతన ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పీకే మిశ్రా నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు పీకే మిశ్రా జారీ చేశారు. మంకీ పాక్స్‌ను ఎదుర్కొనే అంశంతో పాటు ముందుగానే రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబులు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ సూచించారని చెప్పారు. ఆఫ్రికా దేశాల్లో ఈ ఏడాది మంకీపాక్స్ సోకిన రోగుల సంఖ్య 18,737కి చేరింది. ఈ ఒక్క వారంలోనే 1200 కేసులు నమోదైనట్లు డబ్ల్యూహెచ్‌ఓ వెల్లడించింది. ప్రాణాంతకమైన క్లాడ్-1తో పాటు అన్నీ రకాల వైరస్‌లతో కలిపి ఈ గణాంకాలు విడుదల చేసినట్లు పేర్కొంది. మొత్తంగా 545 మరణాలు సంభవించాయి. ఆఫ్రికా ఖండంలో 97 శాతం కేసులు, మరణాల కేసులో కాంగోలో నమోదవుతుండగా ఈ ఒక్క వారంలో 202 కేసులు నిర్ధారణ కాగా 24 మంది మృత్యువాత పడ్డారు. 12 ఆఫ్రికా దేశాల్లో మంకీపాక్స్ కేసుల్ని గుర్తించగా మరణాల రేటు 8.2శాతంగా ఉంది. కాంగో సరిహద్దు దేశం బురుండిలో ఈ వారంలో 39కేసులు నిర్ధారణయ్యాయి. ఆఫ్రికా వెలుపల పాకిస్థాన్‌లలో మంకీపాక్స్ కేసులు వెలుగు చూశాయి. మంకీపాక్స్ విజృంభణ వేళ డబ్ల్యూహెచ్‌ఓ ఇప్పటికే అంతర్జాతీయంగా ఆందోళనలతో కూడిన అత్యవసర స్థితిని ప్రకటించింది. విపత్తుపై




అత్యవసర కమిటీని ఏర్పాటు చేసింది. తొలిదశలో ఆ కమిటీ సిఫార్సులను ప్రచురిస్తామని డబ్ల్యూహెచ్‌ఓ తెలిపింది. ఎన్‌జీవోలతో కలిసి టీకా ఉత్పత్తులను వేగవంతం చేయాలని పిలుపునిచ్చింది. అటు దక్షిణాఫ్రికాలో సమావేశమైన దక్షిణాఫ్రికా డెవలప్‌మెంట్ దేశాల ప్రతినిధులు ఖండంలో కోరలు చాస్తున్న ఎంపాక్స్‌పై చర్చించారు. డబ్ల్యూహెచ్‌ఓతో పాటు పలు దేశాలు వ్యాధి నియంత్రణా సంస్థలు అంతర్జాతీయ భాగస్వాములు, మంకీపాక్స్ నివారణకు కృషి చేయాలని అభ్యర్థించారు. ప్రభావ దేశాలకు సంఘీభావం, మద్దతును ప్రకటించారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వాటిక నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. మంచి, చెడు, ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన స్థానిక మహిళలకు మంత్రి సీతక్క రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా అందరూ ఆడబిడ్డల్ని గౌరవిస్తూ రక్షిస్తూ వారికి అండగా నిలుస్తూ అన్ని రంగాలల్లో వారికి ప్రోత్సాహం కల్పిస్తూ ఎదగనివ్వాలని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అనేక గ్రామాలలో చాలా సంవత్సరాల క్రితం కొంతమంది దాతలు తమ భూమిని విరాళంగా ఇచ్చి గ్రామపంచాయతీ భవనాలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మించుటకు ఇచ్చి ప్రజల మనుషులను గెలుచుకునే వారని కానీ నేడు ఈ కాలంలో కూడా గ్రామ పంచాయతీ భవనం నకు భూమీ విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరమని, గ్రామంలో సొంత నిధులతో భూమితో పాటూ భవనం నిర్మించి గ్రంథాలయం ఏర్పాటుచేసి బహుమానంగా విరాళంగా ఇచ్చిన తూడి రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రంథాలయం గ్రామంలో అనేక మంది యువతకు ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, సిఈఓ సంపత్ రావు, పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డిడబ్లుఓ స్వర్ణలత లీనినా, ఎం పి డి ఓ, ఎం పి ఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, స్థల, భవన నిర్మాణ దాతలు, తూడి రవీందర్ రెడ్డి, సుకేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, మందల లక్ష్మి (మాజీ సర్పంచ్) సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈరోజు ఆదిలాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రేపు కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.



# రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

## రాహుల్ గాంధీ, ఖర్గేలకు మాజీ మంత్రి కేటీఆర్ లేఖ

## రుణమాఫీ చేయకుంటే పోరాడుతాం : కేటీఆర్

హైదరాబాద్, ఆగష్టు 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రైతాంగాన్ని రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందంటూ ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ లేఖ రాశారు. రాష్ట్రంలో రుణమాఫీ కాని రైతులు లక్షలాది మంది ఉన్నారని ప్రభుత్వం షరతులు పెట్టి 40 శాతం మందికే రుణమాఫీ చేసిందంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాదిమంది రైతుల తరపున ఈ లేఖ రాస్తున్నా ముఖ్యమంత్రి చెప్పిన



అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను లేఖలో కేటీఆర్ వివరించారు. 40 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అని చెప్పి కేవలం 17 వేల కోట్లకు పైగా రుణమాఫీతో రైతులను నట్టేట ముంచింది. మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతులందరికీ రుణమాఫీ చేయాలి. లక్షల మంది రైతులు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపైన ఆందోళనలను చేస్తున్నారు. సీఎం మాయ మాటలు చెప్పి తెలంగాణ రైతులను మోసం చేస్తున్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరఫున కాంగ్రెస్ పార్టీ పైన పోరాడతాం అని కేటీఆర్ హెచ్చరించారు,

# యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ స్పోర్ట్ యూనివర్సిటీకి 'యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీ' అనే పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనువైన స్థలంగా ప్రస్తుతం హకీంపేటలో ఉన్న స్పోర్ట్ స్కూల్ లేదా గచ్చిబౌలిలోని స్పోర్ట్ కాంప్లెక్స్‌లను పరిశీలిస్తున్నారు. సదరు క్యాంపస్‌ను ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలు ఉండేలా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల దక్షిణ కొరియాలో పర్యటనలో సియోల్‌లోని కొరియన్ నేషనల్ స్పోర్ట్ యూనివర్శిటీనిని సందర్శించారు. ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్ యూనివర్సిటీగా ప్రత్యేకత చాటుకుంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, అందులో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్లు సాధించినవే కావడం గమనార్హం. ఈ యూనివర్సిటీలో శిక్షణ పొంది, పారిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించిన అథ్లెట్ లిమ్ సి-హైయోన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పర్యటనలో కలిసి అభినందించారు. భవిష్యత్ ఒలింపిక్ ఛాంపియన్లకు శిక్షణ ఇచ్చేలా తెలంగాణ యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్శిటీకి సాంకేతిక భాగస్వాములుగా కొరియన్ నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ సేవలు వాడుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# రాష్ట్రంలో 20 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌ల ఏర్పాటు

హైదరాబాద్, ఆగష్టు 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 20 చోట్ల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ క్యాంపస్ (సమీకృత గురుకుల విద్యాలయాలు) లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను వేర్వేరు చోట్ల కాకుండా అన్నింటినీ కలిపి ఒకే చోట ఎడ్యుకేషనల్ హబ్‌గా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సుమారు ఆరు డిజైన్లను ఆర్కిటెక్ సంస్థలు రెడీ చేశాయి. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వాటిని పరిశీలించారు. మొన్నటి వరకు సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉండడంతో వాటిని ఫైనల్ చేయలేదు. త్వరలో వాటిని సీఎంకు అందజేసి, వాటిలో ఒక డిజైన్ ను ఫైనల్ చేయనున్నట్టు అధికార వర్గాల సమాచారం. ఒక్కో నియోజకవర్గం లో 20 నుంచి 25 ఎకరాల్లో రూ.100 కోట్ల నుంచి రూ.120 కోట్ల వ్యయంతో ఈ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌ల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టులుగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గాలైన కొడంగల్, మధిరను అధికారులు ఎంపిక చేశారు. ఇక్కడ రెవెన్యూ అధికారులు స్థలాలను కూడా ఫైనల్ చేసినట్టు తెలుస్తోంది. వీటితో పాటు తొలిదశలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ తో పాటు మరికొన్ని నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 20 చోట్ల నిర్మించనున్నారు. నియోజకవర్గ కేంద్రంలో 20 ఎకరాల స్థలం ఒకే చోట లేనట్లయితే అదే సెగ్మెంట్‌లోని మరో పట్టణం లేదా మండల కేంద్రంలో కట్టాలని సర్కారు భావిస్తున్నది. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కోసం రాష్ట్రవ్యాప్తంగా అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించగా.. సుమారు 38 చోట్ల స్థలాలను గుర్తించి ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇటీవల బడ్జెట్ లో ప్రభుత్వం వీటి నిర్మాణానికి రూ.2 వేల కోట్లు కేటాయించింది. బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో పాటు విరాళాలు కూడా సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆ జిల్లా లేదా నియోజకవర్గాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు, ఉన్నత స్థానంలో ఉన్న వారు విరాళాలు ఇచ్చేందుకు కూడా ముందుకు వస్తారని ప్రభుత్వం భావిస్తోంది.

# ఇందిరమ్మ ఇళ్లు పథకంపై కీలక ప్రకటన

హైదరాబాద్, ఆగష్టు 18 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇళ్లు పథకంపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ పథకం ఇచ్చే విషయంలో మొదటి ప్రాధాన్యత స్థలాలు ఉన్న పేదలకు ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత విడతలో ఇంటి స్థలం అందజేస్తామని వెల్లడించారు. అందులో కూడా ఎవరి ఇళ్లు వారే నిర్మించుకుంటారని.. వారికి నిధులను నిర్దేశించిన సమయంలో విడతల వారీగా విడుదల చేస్తామని వివరించారు. మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు అయ్యాయి. ప్రతి నియోజకవర్గానికి కనీసం 3,500కు తగ్గకుండా ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. మౌళిక వసతులు లేకుండా, నిరుపయోగకరంగా ఉన్న వేలాది ఇళ్లను కూడా ఈ ఇందిరమ్మ రాజ్యంలో భేషజాలకు పోకుండా వాటికి కావాల్సిన నిధులు సైతం సమకూర్చాం. గతంలో మాదిరిగా ఇరవై, ముప్పై ఫ్లోర్‌లలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అనుకోవటం లేదు. పరిమిత లెవల్‌లో మాత్రమే స్థలాన్ని అనుసరించి నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు.